AU

# BEFORE THE TELANGANA STATE ELECTRICITY REGULATORY COMMISSION

5th Floor Singareni Bhavan, Red Hills, Hyderabad – 500 004

**OP No. 6 & 7 & 9 of 2016**

**IN THE MATTER OF**
Petition requesting the Commission

1. To allow the objector to be heard in person before the Commission takes any decision on this application of the DISCOMs.

**IN THE MATTER OF**
**Name and full address of the petitioner:**

Telangana Vidyut Contract Workers Union (TVCWU-B2871)
6-1-44/3, Opposite Mee Seva, Telangana Chourasta,
Mint Compound,Khairtabad, Hyderabad

***Represented by***
G.Nagaraj
Founder President
Telangana Vidyut Contract Workers Union (TVCWU-B2871)
6-1-44/3, Opposite Mee Seva, Telangana Chourasta,
Mint Compound,Khairtabad, Hyderabad

And

**Name and address of the Respondents:**
Chairman and Managing Director
Southern Power Distribution Company of Telangana Ltd,
Northern Power Distribution Company of Telangana Ltd,

TSERC, HYDERABAD
INWARD
30 MAR 2016
No. 583 Signature

## BEFORE THE TELANGANA STATE ELECTRICITY REGULATORY COMMISSION

5th Floor Singareni Bhavan, Lakdi-ka-pool, Red Hills, Hyderabad – 500 004

**IN THE MATTER OF**

Petition requesting the Commission

1. To allow the objector to be heard in person before the Commission takes any decision on this application of the DISCOMs.

### AFFIDAVIT VERIFYING THE MEMORANDUM OF OBJECTIONS

I, G.Nagaraj, son of G.Nagender do hereby solemnly affirm and state as under:

1. I am the President of Telangana Vidyut Contract Workers Union (TVCWU-B2871), the applicant in the above matter and am duly authorised by the said applicant to make this memorandum of objections on its behalf.
2. The statements made in the paragraphs of the accompanying memorandum of objections now shown to me are true to my knowledge, derived from the Filing of ARR and Proposed Tariffs for FY 2016-17 of the two DISCOMs and the material gathered by TVCWU and made available to me and are based on information and advice received which I believe to be true and correct.

Solemnly affirm

30/3/16.

Deponent

30 –03 – 2016

Hyderabad

గౌరవనీయులైన సెక్రెటరీ గారికి,

తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ (టీ.యస్.ఈ.ఆర్.సీ)

ఇ. నెం. 11-4-660, 5 వ. అంతస్థు సింగరేణి, లక్డికాపూల్,

హైదరాబాద్ - 500 004.

**విషయము:** - విద్యుత్ సంస్థలో జరుగుతున్న నష్టాలు, కొందరు అధికారుల నిర్లక్ష్యం వలన, కింది స్థాయి సిబ్బంది అవగాహనలోపమ్ వలన, రాజకీయ నాయకుల ఒత్తిడి వలన, జరుగుతున్న ఈ భారాన్ని విద్యుత్ వినియోగదారుల పై మోపడం జరుగుతుంది, ఈ సమస్యలు పరిష్కరించుటకు కొన్ని సూచనలను **తెలంగాణా విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియస్ B-2871** తరఫున మేము విజ్ఞప్తి చేయుచున్నాము.

అయ్యా!

1. సబ్-స్టేషన్ మేంటెనెన్స్ పేరుతో కాంట్రాక్టర్లు కొందరు అధికారులను లోబర్చుకొని లక్షల రూపాయల బిల్లులు పాస్ చేసుకొని లబ్ది పొందుతున్నారు. ఒక్క సబ్-స్టేషన్ మేంటెనెన్స్ కు సంవత్సరానికి 1 లక్ష నుండి లక్షయాభై వేల రూపాయల అగ్రిమెంట్ ను గుత్తేదారుకు ఇవ్వడం జరుగుతుంది. ఆగుత్తేదారు ఒక రోజు షట్-డౌన్ తీసుకొని నామమాత్రంగా పనులు చేస్తున్నాడు, ఈ విధంగా క్వాలిటీ లేని పనులు చేయడం వలన అటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేక కార్మికులు ప్రమాదాలకు గురి అవుతున్నారు, ఇటు సబ్-స్టేషన్ మేంటెనెన్స్ లేక చాలావరకు ఎనర్జీ లాస్ అవుతుంది. సంస్థ లక్షల్లో నష్టాపోతుంది, దీని భారం వినియోగదారులపై పడుతుంది. కావున ఈ సమస్యపై దృష్టి సారించి, సంస్థలో జరుగుతున్న నష్టాన్ని అరికట్టి సంస్థను కాపాడగలరని మనవి చేయుచున్నాము.
2. నాణ్యమైన విద్యుత్తు మరియు నిరంతర విద్యుత్తు అందజేయాలనే ఉద్దేశంతో సబ్-స్టేషన్ లలో 33KV & 11KV బ్రేకర్లను కొత్తగా అమర్చడం జరుగుతుంది. మరి పాత బ్రేకర్లను (కొన్ని లక్షలు విలువ గల సొమ్మును) స్క్రాప్ పేరుతో కాంట్రాక్టర్లకు అందచేసి కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తునారు, చిన్న చిన్న మేంటెనెన్స్ చేయ లేక నిర్లక్ష్యంతో బ్రేకర్ ఫెల్ అని కొత్త బ్రేకర్ల కోసం బిల్లులు పెట్టి, బిల్లులు పాస్ చేసుకొని లబ్ది పొందుతూన్నారు, దీనివలన విద్యుత్ సంస్థ లక్షల్లో నష్టాపోతుంది, దీని భారం వినియోగదారులపై పడుతుంది. కావున ఈ సమస్యపై దృష్టి సారించి, సంస్థలో జరుగుతున్న నష్టాన్ని అరికట్టి సంస్థను కాపాడగలరని మనవి చేయుచున్నాము.
3. ఆపరేషన్ ఫీల్డ్లో టెక్నికల్ ఇంజినీర్లతో బిల్ కలెక్షన్ చేయించుచున్నారు, ప్రతినెల ఇన్ టైమ్ లో బిల్లింగ్ చేయించడం, నెలాఖరిలోపు కలెక్షన్ చేయించడం వారి డ్యూటీ అయిపోయింది, దీనినే వాళ్ళు డ్యుటీగా భావిస్తున్నారు, ఒక సుపర్వైసర్ చేసే పనికి టెక్నికల్ ఇంజనీర్లు అవసరమా? టెక్నికల్ ఇంజనీర్లతో బిల్లింగ్, కలక్షన్, అని వత్తిడి పెంచడం వలన వారు టెక్నికల్ మరిచిపోతున్నారు, టెక్నికల్ ఇంజనీర్లైన AE, ADE ల విలువ దిగజారిపోతుంది, కాబట్టి మా మన్ననలను మన్నించి టెక్నికల్ ఇంజనీర్లను మరియు సంస్థలో పని చేయుచున్న టెక్నికల్ కార్మికులను మేంటేనెన్స్ పై మరియు ఎనర్జీ లాస్ పై అవగాహన పరుస్తూ ఇంజనీర్ల విలువలు కాపాడుతారని, అదేవిధంగా సంస్థ నష్టపోకుండా సంస్థను కాపాడగలరని మనవి చేయుచున్నాము.

4. రైతులకు 9 గంటల విద్యుత్తు మరియు పరిశ్రమలకు, గృహావసరాలకు నిరంతర విద్యుత్తు పంపిణీ చేయడానికి విద్యుత్ సంస్థల యాజమాన్యానికి ముఖ్యమంత్రి గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను ఆచరించడానికి యాజమాన్యం క్రింది స్థాయి ఉద్యోగులను పటిష్టం చేయాలి, సబ్-స్టేషన్లను పునరుద్ధరించాలి, అలాగే సబ్-స్టేషన్ ఆపరేటర్లను కట్టుదిట్టం చేయవలసి ఉంటుంది. సింగిల్ విండో సిస్టం ప్రకారం (TS I Pass) అనే విధానాన్ని ఎలా ఉపయోగంలోకి తెచ్చారో అదే విధంగా సబ్-స్టేషన్ ఆపరేటర్లను సింగిల్ క్యాడర్ సబ్-స్టేషన్ ఆపరేటర్ (No Promotion, No Demotion) గా రెగ్యులర్ చేసినట్లైతే వారు ఈ సంస్థకు రుణపడి ఉంటారు. వారు నిబద్ధతతో మెరుగైన సేవలు అందించి సంస్థ యొక్క పేరును నిలబెట్టినవారౌతారని ఆశిస్తున్నాము. కావున కాంట్రాక్ట్ పద్ధతిన కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న కొన్ని లక్షలు సంస్థకు మిగులుతాయి.

5. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత ముఖ్యమంత్రి గారు తెలంగాణలో అవినీతి నిర్మూలనకు కృషి చేయుచు, మన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా రూపు దిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు, అందులో భాగమే యాజమాన్యం సంస్థలో జరుగుతున్న అవినీతిని నిర్మూలించడానికి ప్రయత్నం చేయాలి, విజిలెన్స్ ను పటిష్టం చేయాలి, ప్రతి ఆఫీసులో, ప్రతి CSC లో సెంట్రలైస్ సీసీ కెమరాలను బిగించి అవినీతికి పాల్పడే వారు ఎంతటి వారైన కఠినంగ శిక్షించి సంస్థను కాపాడగలరు. దీనివలన ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. ప్రజలపై భారం కొంతమేరకు తగ్గుతుంది.

6. యాజమాన్యం అధికారులకు ట్రావెలింగ్ (కార్) ఫెసిలిటీ కల్పించింది. అనగా సంస్థ పనిపై ట్రావెలింగ్ చేయడానికి మాత్రమే, కానీ అధికారులు చాలామంది తమ స్వంత కార్లను వేరే కాంట్రాక్టర్ల పేర్లపై యంగేజ్ పెట్టి స్వంతంగా కార్లు నడుపుకొంటూ తమ ఇష్టం వచ్చినట్లు వాడుకొంటున్నారు, దీనివలన చాలావరకు సంస్థకు నష్టం జరుగుతుంది, కాబట్టి ఈ సమస్యపై దృష్టి సారించి, సంస్థలో జరుగుతున్న నష్టాన్ని అరికట్టి సంస్థను కాపాడగలరు,

7. విద్యుత్ సంస్థలో FOC ద్వారా సత్వర విద్యుత్ సేవలు ప్రజలకు అందించడానికి యాజమాన్యం యంగేజ్ పద్ధతిన ఆటోలను నిర్వహిస్తుంది, ప్రస్తుతం ఆ ఆటోలు దేనికి పనికి రాకుండా ఉన్నవి. డ్రైవర్ లేకనో, చెడిపోయో, మూలాన పడిఉన్నాయి. కార్మికులు మేంటేనెన్స్ కొరకు తమ స్వంత బైకులను (టూ విల్లర్) మాత్రమే వాడుచున్నారు, ప్రతినెల ఒక్కొక్క ఆటోకు 25000 రూపాయలు చెల్లిస్తున్నారు, ఆటోకు బదులు ఒక బైక్ పెట్టినచో ఆ ఖర్చు 10000 రూపాయలకు మించదు కావున ఈ ఆటోలను తీసివేసి ప్రత్యామ్నాయం దృష్టి సారిస్తారని మనవి చేయుచున్నాము,

8. విద్యుత్ సంస్థ అధికారులు బకాయిపడ్డ కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేయడంలో కొన్ని సంవత్సరాల నుంచి అలసత్వం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని విద్యుత్ సంఘాలు తమ ఆఫీసుల కరంటు బిల్లులు ఉదా:- B1009412 తెలుగునాడు యూనియన్ ఆఫీస్ రూ: 3,69,598=00, B1001537 (1104 యూనియన్ ఆఫీస్) రూ:43,63,949=00, B1009406 (327 యూనియన్ ఆఫీస్ రూ: 7,93,475=00 ఈ విధంగా చాలామంది బకాయిపడ్డారు, మీ ద్వారా విద్యుత్ సంస్థ యాజమాన్యంతో మనవి చేయడం ఏమనగా ఈ బకాయి పడ్డ సొమ్మును వసూలు చేయగలరు లేదా మాఫీ చేయగలరని మనవి చేయుచున్నాము.

9. విద్యుత్ సంస్థకు బకాయిపడ్డ వినియొగదారుని ఇంటి నుంచి కారంటు తొలగించి 3 నెలల తరువాత మీటరు తొలగించి అతని సర్వీసును (OSL) లో ఉంచడం జరుగుతుంది, వినియోగదారుడు తమ బకాయీలు చెల్లించడానికి వచ్చిన ఎడల టెక్నికల్ వారు అకౌంట్ సెక్షన్ కి, అకౌంట్ సెక్షన్ వారు టెక్నికల్ సెక్షన్ తిప్పుచున్నారు, వినియొగదారుని నుండి బిల్లు మొత్తముతో సహా అదనంగా మీటరు పెట్టడానికి బంట్ మీటరు ఛార్జీస్ DD రూపేణా వసూలు చేయడం జరుగుతుంది. ఈ ఇబ్బందులకు గురియై కొంతమంది వినియోగదారులు బకాయిలు చెల్లించడంలేదు. ఈ విధంగా బకాయిపడ్డ వినియోగదారులు కొంతమంది దొడ్డీ దారిన కొత్త మీటర్లు తీసుకొని వాడుకొంటూ పాత బకాయిలను ఎగ్గోడుతున్నారు, టెక్నికల్ అధికారులకు, అకౌంట్ అధికారులకు మధ్య సమన్వయం లోపించడం వలన సంస్థకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ప్రతివారం బకాయిపడ్డ వినియోగదారుల గురించి ఒక కమిటీ వేసి అకౌంట్, టెక్నికల్ అధికారుల సమన్వయంతో వినియోగడారునికి నష్టం కలుగకుండా సంస్థకు నష్టం రాకుండా ఏర్పాట్లు చేయవలెను.
10. విద్యుత్ సంస్థకు చెందిన స్టోర్లలో కొన్ని సంవత్సరాల నుండి వృధాగా పడివున్న కొత్త కొత్త పరికరాలను సద్వినియోగ పరచుకోకుండా వృధాగా వదిలిపేశారూ వాటి గురించి పట్టించుకోకుండా మళ్లీ మళ్లీ టెండర్లు పిలిచి కొత్త వాటిని కొంటున్నారు ఈ దుబారాను అరికట్టినచో మన సంస్థకు కొంతైనా మేలు జరుగును.
11. TSSPDCL పరిధి లోని రంగారెడ్డి లైన్స్ సర్కిల్ లో గల సబ్-స్టేషన్ లలో సంపులు ఏర్పాటు చేసి కాంట్రాక్టర్లకు లబ్ది చేస్తూ కొన్ని లక్షల సొమ్మును వృధా చేశారు, మరియు అవసరం ఉన్న లేకున్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ల (Enhancement) అని మార్పిడి చేయడానికి టెండర్లు పిలువకుండా ఒకే కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేసి సంస్థకు లక్షల్లో నష్టపరిచారు.
12. విద్యుత్ సంస్థలో కొత్తగా ఏర్పాటైన సబ్-స్టేషన్లలో ఆపరేటర్లుగా కొత్త కార్మికులను పెట్టడానికి అమాయకులు, అనామకులు, దళితులు అని కూడా చూడకుండా ఒక్కొక్కరి వద్ద 3 లక్షల నుండి 5 లక్షల వరకు తీసుకుంటున్నారు. ఈ విధంగా వచ్చిన మొత్తాన్ని కొందరు అధికారులు మరియు కాంట్రాక్టర్లు అందిన కాడికి దోచుకుంటున్నారు, కాబట్టి ఈ సమస్యను 02/06/2014 నుండి CBCID/Vigilance ద్వారా విచారణ జరిపించి సంస్థకు జరిగే నష్టాన్ని మరియు కార్మికులకు జరిగే అన్యాయాన్ని అరికట్టగలరని మనవి చేయుచున్నాము.

**Prayer to the Commission:**

1. To allow the objector to be heard in person before the Commission takes any decision on this application of the DISCOMs.

Yours faithfully

28/3/16.

(G. Nagaraj)
Founder President
TVCW Union (B-2871)

9. విద్యుత్ సంస్థకు బకాయిపడ్డ వినియోగదారుని ఇంటి నుంచి కారంటు తొలగించి 3 నెలల తరువాత మీటరు తొలగించి అతని సర్వీసును (OSL) లో ఉంచడం జరుగుతుంది, వినియోగదారుడు తమ బకాయిలు చెల్లించడానికి వచ్చిన ఎడల టెక్నికల్ వారు అకౌంట్ సెక్షన్ కి, అకౌంట్ సెక్షన్ వారు టెక్నికల్ సెక్షన్ తిప్పుచున్నారు, వినియొగదారుని నుండి బిల్లు మొత్తముతో సహ్ అదనంగా మీటరు పెట్టడానికి బంట్ మీటరు ఛార్జెస్ DD రూపేణా వసూలు చేయడం జరుగుతుంది. ఈ ఇబ్బందులకు గురియై కొంతమంది వినియోగదారులు బకాయిలు చెల్లించడంలేదు. ఈ విధంగా బకాయిపడ్డ వినియోగదారులు కొంతమంది దొడ్డీ దారిన కొత్త మీటర్లు తీసుకొని వాడుకొంటూ పాత బకాయిలను ఎగ్గోడుతున్నారు, టెక్నికల్ అధికారులకు, అకౌంట్ అధికారులకు మధ్య సమన్వయం లోపించడం వలన సంస్థకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ప్రతివారం బకాయిపడ్డ వినియోగదారుల గురించి ఒక కమిటీ వేసి అకౌంట్, టెక్నికల్ అధికారుల సమన్వయంతో వినియోగడారునికి నష్టం కలుగకుండా సంస్థకు నష్టం రాకుండా ఏర్పాట్లు చేయవలెను.

10. విద్యుత్ సంస్థకు చెందిన స్టోర్లలో కొన్ని సంవత్సరాల నుండి వృధాగా పడివున్న కొత్త కొత్త పరికరాలను సద్వినియోగ పరచుకోకుండా వృధాగా వదిలివేశారూ వాటి గురించి పట్టించుకోకుండా మళ్లీ మళ్లీ టెండర్లు పిలిచి కొత్త వాటిని కొంటున్నారు ఈ దుబారాను అరికట్టినచో మన సంస్థకు కొంతైనా మేలు జరుగును.

11. TSSPDCL పరిధి లోని రంగారెడ్డి లైన్స్ సర్కిల్ లో గల సబ్-స్టేషన్ లలో సంపులు ఏర్పాటు చేసి కాంట్రాక్టర్లకు లబ్ది చేస్తూ కొన్ని లక్షల సొమ్మును వృధా చేశారు, మరియు అవసరం ఉన్న లేకున్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ల (Enhancement) అని మార్పిడి చేయడానికి టెండర్లు పిలువకుండా ఒకే కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేసి సంస్థకు లక్షల్లో నష్టపరిచారు.

12. విద్యుత్ సంస్థలో కొత్తగా ఏర్పాటైన సబ్-స్టేషన్లలో ఆపరేటర్లుగా కొత్త కార్మికులను పెట్టడానికి అమాయకులు, అనామకులు, డళితులు అని కూడా చూడకుండా ఒక్కొక్కరి వద్ద 3 లక్షల నుండి 5 లక్షల వరకు తీసుకుంటున్నారు. ఈ విధంగా వచ్చిన మొత్తాన్ని కొందరు అధికారులు మరియు కాంట్రాక్టర్లు అందిన కాడికి దోచుకుంటున్నారు, కాబట్టి ఈ సమస్యను 02/06/2014 నుండి CBCID/Vigilance ద్వారా విచారణ జరిపించి సంస్థకు జరిగే నష్టాన్ని మరియు కార్మికులకు జరిగే అన్యాయాన్ని అరికట్టగలరని మనవి చేయుచున్నాము.

ఇట్లు

తమ విధేయుడు

వ్యవస్థాపక అధ్యక్షుడు

**తెలంగాణా విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్**

**యూనియన్ B-2871**